# ప్రాణం విలువ ★

రచన :
శ్రీ వి. భాస్కరరావు.

'నేనెవరో, నా వృత్తేమిటో మీకు తెలుసా?'

'తెలుసు మిస్టర్ రాజా! అన్ని వివరాలు సేకరించే నిన్ను పిలిపించాను. అందుకే నీవీ పని చేసి పెట్టాలి.'

'ముందు కొంచెం వివరించండి.' తాపీగా అడిగాడు రాజు.

'నా పేరు గోపాల్. నీవు హత్య చేయాల్సింది నా భార్య సుజాతని. మెత్తని చురకత్తిలాంటిది. అమాయకంగా అవుపిస్తూ, సులువుగా మోసం చేయగల నేర్పరి వంచకి. అఫ్‌కోర్సు అదంతా అనవసరం. ఇదిగో అడ్రసు. ప్రస్తుతం యింట్లో ఆమె ఒక్కర్తే వుంటుంది. రాత్రి ఎనిమిదివరకు మాత్రం యిద్దరు పనివాళ్ళుంటారు. ఆ రోడ్‌లో వున్న చివరి బంగళా అది. నీవు మాత్రం ఈ పని రెండు రోజుల్లో పూర్తి చేయాలి. మిగతా ప్లానంతా నీదే' అన్నాడు గోపాల్.

'ఎస్! పూర్తి చేస్తాను. నా ఫీజు పదివేలు!'

'ఇదిగో అడ్వాన్సు అయిదువేలు. పని పూర్తయ్యాక, మూడో రోజున ఇదే వేళకి, ఈ చోటనే మిగతా అయిదువేలు యిస్తాను' దృఢంగా చెప్పాడు గోపాల్.

'ష్యూర్!'

'తిరుగులేదు! మరేమయినా వివరాలు కావాలా!'

'నో! తెలుసుకోగలను. అయిదు వేలు మాత్రం జాగ్రత్త చెయ్యండి. వస్తా! గుడ్ బై' డబ్బు చేతపట్టుకొని వెళ్ళిపోయాడు రాజు.

'ఎవరు మీరు ఇంత రాత్రి ఏమిటీ దౌర్జన్యం!'

'షటప్ అరవొద్దు! నువ్వేం చేసినా ప్రయోజనం లేదు' బెదిరిస్తూ, అతివేగంగా జేబులోంచి ఓ సన్నటి వైరు, పెద్ద ప్లాస్టర్ తీసాడు రాజు. అది చూస్తూ భయం, ఆందోళనలతో ఆమె వొళ్ళంతా చెమటతో పూర్తిగా తడిసిపోయింది.

'నిన్ను హత్య చెయ్యాలి. నీ భర్తే నియమించాడు నన్ను. ఎస్ చెప్పి హత్యలు చేయడం నా ప్రత్యేకత. నీ ప్రాణం విలువ నా ఫీజు రూపంలో పదివేలు' కర్కశంగా అన్నాడు అతడు.

'పదివేల కోసం నిండు ప్రాణాన్నే తీస్తావా! అయితే అంతకు రెట్టింపు ఫీజిస్తే నే చెప్పిన వాణ్ని అంతం చెయ్యగలవా!'

'అది నా వృత్తి. కాని నిన్ను చంపటానికి ఒప్పుకున్నాను.'

'ప్లీజ్! నన్ను విడిచిపెట్టి, ఆ గోపాల్‌నే అంతం చేస్తే పాతిక వేలిస్తాను. హు ఆ మనిషి నా దృష్టిలో పాతిక పైసల విలువ కూడా లేదు. హు భర్త! ఆ వ్యక్తి మీదనుంచి నా మనసెప్పుడో మరలిపోయింది. ఆ వ్యక్తి వల్ల కావలసిన సుఖం, సౌఖ్యం దొరకవు. అందుకే ఆ అడ్డు తొలగిపోవాలి. అది నీ సాయంతోనే జరగాలి.'

'ఓహ్! అంత డబ్బిచ్చినవాడు తప్పక జరుగుతుంది.'

యెలెన్
ELLEN
ISI
మోటారు మరియు
పంపులు
ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము
పొందియున్నది.




Manufacturers of :-
Single Phase Motors, 3 Phase Motors Centrifugal Pumps, Domastic Pumps Domestic Mono Blocks and Jet Pumps, Jet Mono Blocks.



For PARTICULARS
**ELLEN INDUSTRIES**
Peelamedu, Coimbatore - 641 004.
: బ్రాంచి :
యెలెన్ ఇండస్ట్రీస్
7-8-177, ఘాస్‌మండి, సికిందరాబాదు-3 (ఎ.పి.)

'నాలుగు రోజుల్లో జరిగిపోవాలి. కాని ఈ హత్య నేను చేస్తున్నట్లు ఎవరికీ, ఎట్టి పరిస్థితిలోనూ తెలియకూడదు.'

'ష్యూర్' అతని జవాబు విన్న వెంటనే ప్రక్క గదిలోకి వెళ్ళి, వెంటనే పదిహేను వేలు తెచ్చి అతని ముందుంచింది.

'ఇది అడ్వాన్సు! పని సక్రమంగా జరిగిన వెంటనే మిగతా పదివేలూ పువ్వుల్లో పెట్టి యిస్తాను సరేనా?'

'ఓకే! నాలుగు రోజుల్లో పూర్తిచేసి, వెంటనే మిమ్మల్ని కలుసుకుంటాను. పదివేలు జాగ్రత్త చెయ్యండి. అన్నట్టు నా పేరు మీకు తెలీదు కదూ! నా పేరు రాజు. వస్తా గుడ్ బై.'

♦ ♦ ♦

ఇది జరిగి వారం రోజులు దాటినా సుజాత, గోపాల్‌లు ఎవరూ చంపబడలేదు. క్షేమంగానే వున్నారు ఇద్దరి మనసుల్లోనూ ఒకే ఆందోళన భయం. ఒకరోజు పోస్టులో రిజిష్టర్ కవరొకటి యిద్దరి పేరునా వచ్చింది పాపం దాన్ని ఇద్దరూ కలసి చదవాల్సి వచ్చింది.

'డియర్ గోపాల్, సుజాతా! నేను రాజుని. పాపం కళ్ళెర్ర జేసుకుంటున్నారా? ప్రయోజనం లేదు. జాగ్రత్తగా చదవండి దీన్ని.

మీకు ఆస్తి, అందం, సంఘంలో పేరూ వున్నాయి. కాని భార్యాభర్తల్లో వుండాల్సిన ప్రేమానురాగాలు, పరస్పరాభిమానం లేవు. పైకి ఒకలా, మనసుల్లో మరోలా వుండే మీరు జీవితంలో కలసి పయనించలేరు. మీలో ఆత్మీయత లేదు, నటన వుంది. ప్రేమ లేదు, ద్వేషం వుంది. త్యాగం లేదు. ప్రాణాల్ని బలితీసు

# చిత్రాల ప్రేమ కథ ★

రచన :
శ్రీ సి. రాజారెడ్డి.

అనగనగా ఒక 'పట్నవాసం'. అక్కడ ఒక 'పెద్దిల్లు - చిన్నిల్లు' వున్నాయి. చిన్నింట్లో 'రాము' అను 'గుణవంతుడు' వుండేవాడు అతనికి 'బంగారు చెల్లెలు' 'సీతామాలక్ష్మి' అందాలరాశి. 'ఏది పాపం ఏది పుణ్యం' కూడా తెలియని 'పదహారేళ్ళ వయసు'గల 'అమాయకురాలు' అయిన చెల్లెలు వుంది.

ఒకరోజు ఉదయాన గుమ్మంముందు నిలుచుని తననే చూస్తున్న 'లాయర్ విశ్వనాథ్' గారి 'ముద్దులకొడుకు' 'కుమారరాజా'ను చూచి అమాంతం ప్రేమించింది. 'ఊర్వశీ నీవే నా ప్రేయసీ' 'ఐ లవ్ యూ' అన్నాడు కుమారరాజా. ఆమె బుగ్గల్లో 'ఎర్ర గులాబీలు' పూచాయి, నా పేరు ఊర్వశి కాదు అంది ఆ 'గడుసు అమ్మాయి' తర్వాత వారు 'ప్రేమకు మేమే వారసులం' అంటూ 'ప్రేమ లేఖలు' రాసుకోసాగారు.

ఆ తర్వాత 'ఛల్ మోహనరంగా' అంటూ 'చిలకాగోరింక'ల్లాగా చెట్టాపట్టా లేసుకుంటూ పార్కుల్లో, పచ్చిక బయళ్ళల్లోనూ కలుసుకొని డ్యూయెట్లు పాడుకోసాగారు. ఈ విధంగా వాళ్ళ ప్రేమ 'మూడు పూవులు - ఆరు కాయలు'గా వర్ధిల్లసాగింది. సీతా 'పంచభూతాలు' 'సాక్షి'గా మనది 'అమరప్రేమ' మన ప్రేమ విషయం రేపే మా నాన్నకు చెప్పి 'పెళ్ళిరోజు' నిర్ణయించమంటాను అన్నాడు రాజా.

'సీతామాలక్ష్మి' 'కుమారరాజా'లు 'కలసిన మనసుల' కథ తెలిసి, 'లాయర్ విశ్వనాథ్' గారు 'సింహగర్జన' చేశారు. నేనేమన్నా 'అమాయకుణ్ణి' అనుకొన్నావా! నీవు ప్రేమించాను అనగానే 'డూడూ బసవన్న' అని తల వూపటానికి. నా లాంటి 'లక్షాధికారి' కోడలుగా ఈ 'స్వర్గసీమ'లో అడుగుపెట్టాలంటే కట్నంగా ఒక లక్ష ఇస్తే ఒప్పుకొంటాను. లేకపోతే వీల్లేదని కేకలువేసి 'లక్ష్మీపూజ' చేసుకోసాగారు.

'కుమారరాజా' 'సీతామాలక్ష్మి'ని కలుసుకొని లక్ష్మి మన ప్రేమ 'కంచికి చేరిన కథ' ఏది ఏమైనా నేను 'నిన్నే పెళ్ళాడుతా' లేకపోతే నీ పేరున 'ప్రేమనగర్' కట్టించి అందులో 'ఒక చల్లని రాత్రి' విషం త్రాగి చచ్చిపోతాను. లక్ష రూపాయలతోనే 'ఇంటి కోడలు' రావాలని మా 'కన్నవారి కలలు' నేనేం చేయను. 'నాలాగా ఎందరో' అని విలపించాడు. అప్పుడు 'సీతామాలక్ష్మి' విలపించుచూ 'ప్రేమపక్షులు' ఒకటవడానికి 'అనుగ్రహం' లేదని వగచి దిగులుతో మంచమెక్కింది. ఇంటికి వచ్చిన అన్న 'రాము' చెల్లెలు ఎందుకు దిగులుగా వుందా అని విస్తుపోయాడు. ఆ తర్వాత 'సీతామా

---

కున్నంత స్వార్థం వుంది. రాజీపడని జీవితాలతో కలిసి వుండడం కంటే, స్వేచ్ఛగా విడిపోవడం మీకు శ్రేయస్కరం. మీరు ఒకరిపై ఒకరి హత్య చేయించుకోడానికి నా కిచ్చిన ఫీజు అయిదు వేలూ ప్లస్ పదిహేను వేలు, మీ మూర్ఖత్వానికి గుణపాఠంగా తీసుకుంటున్నాను ఇక భవిష్యత్‌లో ఏనాడూ యిలాంటి ప్రయత్నాలు చేయవద్దు.

మీ కేమీ కాని

రాజా.